క్లుప్తంగా

మీసేవల్లో సిటిజన్ చాట్ ఏర్పాటు చేయాలి



తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సిటిజన్ చాట్

మిర్యాలగూడ టౌన్ : ప్రతి మీసేవా కేంద్రాల్లో ఈ సిటిజన్ చార్ట్‌ను ఏర్పాటు చేసుకోవాలని తహసీల్దార్ హరిబాబు అన్నారు. గురువారం స్థానికంగా గల తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 'మీసేవా సిటిజన్'చార్టును ఆయన పరిశీలించి మాట్లాడారు. ఎవరైనా నిర్ణీత ధరల కంటే ఎక్కువ తీసుకుంటే మా దృష్టికి తీసుకురావాలన్నారు. సర్టిఫికెట్ల కోసం మధ్య దళారులను ఎవరు ఆశ్రయించి మోస పోవద్దన్నారు. సర్టిఫికెట్ల కోసం నేరుగా తన వద్దకు రావచ్చన్నారు. ఆయన వెంట ఆర్ఐలు ఠాగూర్ రామకృష్ణ, బాణావత్ సత్యనారాయణ, సిబ్బంది తదితరులున్నారు.

వైద్యులు అందుబాటులో ఉండేలా చూడాలని వినతి

మిర్యాలగూడ : దామరచర్ల మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో వైద్యులు అందుబాటులో లేకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని డీఎంహెచ్‌ఓ కల్యాణ్‌చక్రవర్తికి గురువారం గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. అనంతరం మండల కేంద్రంలోని ఎర నాంకాలనీకి చెందిన పలువురు మాట్లాడారు. కుక్కల దాడి చేయడంతో ఆరుగురు గాయపడగా చికిత్స కోసం పీహెచ్‌సీకి వెళ్తే వైద్యులు అందుబాటులో లేరని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులను నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంచి వైద్యసేవలు అందించేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో సుభానీ, రాజేష్, రాంబాబు, మాలు, మహేష్, సత్యనారాయణ, అమర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

నిందితులపై చర్యలు తీసుకోవాలి



ఆందోళన వ్యక్తం చేస్తున్న నాయకులు

మిర్యాలగూడ అర్బన్ : సంస్థాన్‌నారాయణపురం మండలంలోని పుట్టపాక గ్రామంలో నిర్వహించిన శుభకార్యంలో ఫొటోలు తీస్తున్న ఫొటోగ్రాఫర్ లింగస్వామిపై దాడి చేసి గాయపరిచిన నిందితులపై చర్యలు తీసుకోవాలని గురువారం పట్టణ ఫొటోగ్రాఫర్ల సంఘం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో ఫొటోగ్రాఫర్లు నిరంజన్, రాజశేఖర్, జానయ్య పాల్గొన్నారు.

నేడు ఆలయం వద్ద బహిరంగ వేలం

మిర్యాలగూడ : దామరచర్ల మండలంలోని కల్లెపల్లి శ్రీ బంగారు మైసమ్మ దేవాలయం వద్ద 2024–25 సంవత్సరానికిగాను దున్నపోతులను, తలనీలాలు, కొబ్బరిచిప్పలు సేకరించుకునే హక్కులకై శుక్రవారం వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ ధీరావత్ భాష్యానాయక్, ఆలయ కార్యనిర్వహణాధికారి గుజ్జుల కొండారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దున్నపోతులు సేకరించుకునే హక్కుకై రూ.లక్ష, కొబ్బరిచిప్పలు, తలనీలాలు సేకరించుకునే హక్కుకు రూ.50వేల డిపాజిట్ చెల్లించాలని వారు పేర్కొన్నారు.

శిథిలావస్థలో పశువైద్యశాల భవనం



భవనం గోడలపై మొలిచిన మొక్కలు

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని దేవరకొండ రోడ్డులో గల బీసీకాలనీలో ఉన్న పశువైద్యశాల భవనం శిథిలావస్థకు చేరింది. భవనం గోడలపై మొక్కలు పెరగడంతో భవన గోడలు బీటలువారుతున్నాయి. దీంతో కార్యాలయంలో పనిచేసే సిబ్బంది కనీసం వాటిని తొలగించే ప్రయత్నం కూడా చేయకపోవడం గమనార్హం. ఇప్పటికైనా సిబ్బంది స్పందించి ప్రారంభంలోనే ఉన్న ఆ మొక్కలను తొలగించాలని పలువురు కోరుతున్నారు.

బ్రహ్మోత్సవాలకు ఆలయం ముస్తాబు

కనగల్: కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి, భక్తుల పాలిట కొంగు బంగారంగా నిలిచి ఆధ్యాత్మిక క్షేత్రంగా విరాజిల్లుతోంది దర్వేశిపురం(పర్వతగిరి) శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి ఆలయం. ప్రతి సంవత్సరం మే, జూన్ నెలలో బ్రహ్మోత్సవాలు నిర్వహించడం ఆనాయితీ. ఇందులో భాగంగా ఈ నెల 15నుంచి 17వరకు జరగనున్న ఉత్సవాలకు ఆలయాన్ని సకల హంగులతో ముస్తాబు చేస్తున్నారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా చలువ పందిళ్లు, మంచినీటి సౌకర్యం, లైటింగ్ పనులు సిబ్బంది చేస్తున్నారు.

ప్రయాణికుల సేవలో ఆర్టీసీ

- దేవరకొండ నుంచి తిరుపతికి బస్సు సర్వీసు పునరుద్ధరణ
- ఇప్పటికే పలు పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక సర్వీసులు
- సేవలను సద్వినియోగం చేసుకోవాలంటున్న అధికారులు



తిరుపతికి బయలుదేరుతున్న సూపర్ డీలక్స్ బస్సు (ఫైల్)

దేవరకొండ: రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ) ఇప్పటికే అనేక వినూత్న కార్యక్రమాలతో ప్రయాణికులకు చేరువైంది. కార్గొ ద్వారా సైతం సేవలు అందిస్తోంది. ఎప్పటికప్పుడు సంస్థ ఉద్యోగులు, కార్మికుల సహకారంతో వినూత్న కార్యక్రమాలు చేపడుతూ ప్రయాణికుల ఆదరణ చూరగొంటుంది. గతంలో దేవరకొండ నుంచి తిరుపతికి నడిపిన బస్సు సర్వీసు 8నెలల కిందట నిలిచిపోయింది.అయితే దేవరకొండ ఆర్టీసీ అధికారులు ఉన్నతాధికారుల సూచనల మేరకు తాజాగా తిరుపతికి తిరిగి బస్సు సర్వీసును పునఃరుద్ధరించారు.అందులో భాగంగా సోమవారం దేవరకొండ ఆర్టీసీ డిపో అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు సిబ్బంది, కార్మికులతో కలిసి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు సర్వీసును ప్రారంభించారు. ఇప్పటికే దేవరకొండ డిపో నుంచి మద్దిమడుగుకు ప్రతి రోజు బస్సు సర్వీసు నడుపుతుండగా ప్రతి ఏడు శ్రీరామ నవమి సందర్భంగా మూడు రోజుల పాటు శిరసనగండ్లకు ప్రత్యేక సర్వీసులు నడుపుతున్నారు.అంతే కాకుండా డిపో నుంచి నెల్లూరు జిల్లా రహమతాబాద్‌కు హైదరాబాద్ నుంచి కొండమల్లేపల్లి మీదుగా బస్సు సర్వీసును నడుపుతున్నారు.

తిరుపతి బస్సు సర్వీసు..

ఎనిమిది మాసాల కిందట నిలిచిన దేవరకొండ నుంచి తిరుపతికి నడిచే బస్సు సర్వీసు సోమవారం అధికారులు పున:రుద్ధరించారు. డిపో నుంచి ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే తిరుపతి బస్సు సర్వీసు దేవరకొండ నుంచి హైదరాబాద్‌కు చేరుకొని అక్కడి నుంచి మధ్యాహ్నం 2.30 గంటలకు బయల్దేరి మాల్‌కు 3.30 గంటలకు చేరుతుంది. అక్కడి నుంచి కొండమల్లేపల్లికి 4.30 గంటలకు చేరుకుంటుంది. మల్లేపల్లి నుంచి హిల్‌కాలనీ మీదుగా తిరుపతికి బయల్దేరుతుంది.తిరిగి తిరుపతి నుంచి మధ్యాహ్నం 2.30 గంటలకు బయల్దేరుతుందని ఆర్టీసీ అకారులు చెబుతున్నారు.దేవరకొండ బస్‌పాస్ కౌంటర్ నుంచి నేరుగా తిరుపతి బస్సు టకెట్‌తో పాటు తిరుమల ప్రత్యేక దర్శనం టికెట్ బుక్ చేసుకునే సౌకర్యం కల్పించినట్లు అధికారులు తెలిపారు. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సు చార్జీల్లో (డైనమిక్ చార్జీలు) మార్పులు ఉండనున్నట్లు తెలుస్తుంది.వివరాలకు సెల్: 8790155040లో సంప్రదించాలని కోరుతున్నారు.

సద్వినియోగం చేసుకోవాలి



ప్రయాణికులు ఆర్టీసీ సేవలు సద్వినియోగం చేసుకోవాలి.ఇప్పటికే దేవరకొండ డిపో నుంచి పలు పుణ్యక్షేత్రాలకు బస్సు సర్వీసులు నడుపుతున్నాం. .ప్రస్తుతం డిపో నుంచి తిరుపతికి ప్రతి రోజూ సూపర్ లగ్జరీ బస్సు సర్వీసు నడువనుంది.ప్రయాణికులు ఆన్‌లైన్ ద్వారా కూడా టికెట్లు బుక్ చేసుకునే వీలుంది.

– పడాల సైదులు,అసిస్టెంట్ మేనేజర్

ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలి



సమావేశంలో మాట్లాడుతున్న అశోక్

మిర్యాలగూడ టౌన్ : ప్రైవేట్ పాఠశాలల్లో వసూలు చేస్తున్న ఫీజుల దోపిడీని అరికట్టేందుకు విద్యాశాఖ ప్రత్యేక చర్యలు తీసుకోవాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో ప్రైవేట్ పాఠశాలలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయని, కార్పొరేట్ విద్యా సంస్థలు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. పాఠశాలల్లోనే పుస్తకాలు, టై, బెల్ట్, దుస్తులు, నోటు పుస్తకాలు తీసుకోవాలనే నిబంధనలు పెట్టి వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. అధిక ఫీజులు వసూలు చేస్తున్న విద్యాసంస్థల లైసెన్స్‌లను తక్షణమే రద్దు చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట శ్రీనివాస్, మురళి, సిద్దంరాజు, నరేష్, గంగాధర్, హరి, ఉపేందర్ తదితరులున్నారు.

సుధాకర్‌కు మాజీ ఎమ్మెల్యే పరామర్శ



పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మాడుగులపల్లి : మండలంలోని సీత్యాతండా తాజా మాజీ సర్పంచ్ వాకుడోతు సుధాకర్ ఇటీవల అస్వస్థతకు గురై మిర్యాలగూడలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. గురువారం మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు ఆగ్రోస్ మాజీ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డితో కలిసి ఆస్పత్రికి వెళ్లి సుధాకర్‌ను పరామర్శించారు. వారి వెంట పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకుడు నవీన్‌రెడ్డి తదితరులున్నారు.

యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి



క్రీడాకారులకు బహుమతులు అందజేస్తున్న దశరథ్‌నాయక్, తిరుపతినాయక్

మిర్యాలగూడ : యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథ్‌నాయక్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ ధనావత్ తిరుపతినాయక్ అన్నారు. గురువారం మండలంలోని జంకుతండా గ్రామంలో భగత్‌సింగ్‌యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు వారు బహుమతులు అందించి మాట్లాడారు. యువత క్రికెట్ పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రవీందర్, సంఘం నాయకులు మక్లనాయక్, బిచ్యనాయక్, చిన పాండు, మహేందర్, భగవాన్, మంగ్యనాయక్, మోతిలాల్, క్రీడాకారులు దివాకర్, నరేందర్, మహేందర్, రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న మల్లు గౌతంరెడ్డి

మిర్యాలగూడ అర్బన్ : గ్రామపంచాయతీల్లో ప్రభుత్వం ప్రవేశపెట్టిన మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లు గౌతంరెడ్డి అన్నారు. గురువారం స్థానికంగా గల ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్మికులతో ప్రభుత్వం వెట్టి చాకిరీ చేయించుకుంటుదని ఆరోపించారు. ప్రతి కార్మికుడికి కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, అదే విధంగా రూ.20లక్షల ఉచిత ఇన్సూరెన్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికులందరికీ ఈఎస్ఐ, పీఎఫ్ వర్తింపజేయాలని కాంట్రాక్ట్ విధానాన్ని రద్దు చేసి రెగ్యులర్ చేయాలని కోరారు. అనంతరం యూనియన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. యూనియన్ అధ్యక్షుడిగా మంద అశోక్, ఉపాధ్యక్షులుగా వరికుప్పల సైదమ్మ, శోభన్‌బాబు, కార్యదర్శిగా గందం సైదులు, సహాయ కార్యదర్శిగా గంజి భిక్షం, టి.శ్రీనివాస్‌రెడ్డితో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నాయకులు రుప్లా, బుచ్చయ్య, నాగయ్య, సైదులు, మహేష్, కిషన్, సైదా, శివ, దావిద్ తదితరులున్నారు.

క్రీడలతో మానసిక ప్రశాంతత



క్రీడాకారులకు బహుమతులు అందజేస్తున్న పాండురంగారెడ్డి

త్రిపురారం : క్రీడలతో మానసిక ప్రశాంతత కలుగుతుందని, గ్రామీణ యువత క్రీడల్లో రాణించడం అభినందనీయమని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు. మండలంలోని బాబుసాయిపేట గ్రామంలో యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీల ముగింపులో ఆయన పాల్గొని గురువారం బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొదటి బహుమతిగా రూ.30వేలు, షీల్డు బాబుసాయిపేట ఆర్‌సీ టీంకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో చెదురుపల్లి నాగరాజు, మెండె వీరయ్య, యడవెల్లి దిలీప్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, నడ్డి లింగయ్య, సక్రునాయక్, భరత్ తేజ, గోపగాని నర్సయ్య, శివానందరెడ్డి, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐపై చర్యలు తీసుకోవాలని వినతి



దేవరకొండ సీఐకి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కొండమల్లేపల్లి : డిండి మండలంలోని ఎర్రగుంటపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ భర్త పేట వెంకటయ్యపై ఓసివిల్ కేసు విషయంలో తలదూర్చి కులం పేరుతో దూషించి, దుర్భాలాడిన డిండి ఎస్ఐ రాజును సస్పెండ్ చేయాలని కోరుతూ దళిత సంఘాల నాయకులు గురువారం దేవరకొండ సీఐ నర్సింహులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ దళిత మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంకూరి నర్సింహ, ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముదిగొండ ఎల్లేష్‌మాదిగ, డీవైజేఏసీ రాష్ట్ర చైర్మన్ ఎర్ర కృష్ణ జాంభవ్ మాట్లాడారు. కులం పేరుతో దూషించడం తగదని, ఓ భూ వివాదంలో జోక్యం చేసుకొని బెదిరింపులకు పాల్పడినట్లు ఆరోపించారు. వినతిపత్రం అందజేసిన వారిలో పొట్ట మురళి, ఎర్ర యాదగిరి, కొమ్ము రాజశేఖర్, పేట వెంకటయ్య, ఎర్ర నర్సింహ, హరి కృష్ణ, తరి గోవర్ధన్, అందుగుల సైదులు, ఎర్ర భిక్షపతి, నాగిళ్ల ఆంజనేయులు, వంశీ, ఈశ్వర్, ఇద్దయ్య, నర్సింహ, సైదులు తదితరులున్నారు.

ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతల స్వీకరణ

గుర్రంపోడు : మండలంలోని పిట్టలగూడెం జెడ్పీ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ హెచ్‌ఎంగా ఎస్.యాదయ్య గురువారం బాధ్యతలు చేపట్టారు. ఆయన మునుగోడు జెడ్పీ ఉన్నత పాఠశాల నుంచి పదోన్నతిపై ఇక్కడకు గెజిటెడ్ హెచ్‌ఎంగా వచ్చారు.

గెజిటెడ్ హెచ్‌ఎంగా బాధ్యతలు స్వీకరణ

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల గెజిటెడ్ హెచ్‌ఎంగా పదోన్నతి పొందిన రమావత్ నాగేశ్వర్‌రావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, సిబ్బంది ఆయనను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొర్ర లోక్యనాయక్, జనార్దన్‌రెడ్డి, జగదీష్, సైదానాయక్, నాగేంద్రమ్మ, కళమ్మ, లింగారెడ్డి, సంపత్‌కుమార్, అశోక్‌రెడ్డి, ఉమామహేశ్వరి తదితరులున్నారు.

ఆగామోత్కూర్ జెడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎంగా వినోద్‌కుమార్

మాడుగులపల్లి : మండలంలోని ఆగామోత్కూర్ జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎంగా ఏలే వినోద్‌కుమార్ గురువారం బాధ్యతలు చేపట్టారు. వేములపల్లి మండలంలోని రావులపెంట జెడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎంగా విధులు నిర్వహిస్తున్న ఆయన బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు వినోద్‌కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మణ్‌నాయక్, గుడిపాటి కోటయ్య, నగేష్, జగదీశ్వర్ రెడ్డి, రాజశేఖర్, శ్రీలేఖ, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

గెజిటెడ్ హెచ్‌ఎం హోదా పొందిన ఉపాధ్యాయులు

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో సుమారు 58మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. వారి సీనియార్టీ ఆధారంగా స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులలో ఐదుగురికి గురువారం వెలువడిన జాబితా ప్రకారం గెజిటెడ్ హెచ్‌ఎంగా పదోన్నతి లభించింది. వారిలో చేరుపల్లి శ్రీనివాస్, కె.వెంకటేశ్వర్లు, సముద్రాల శ్రీనివాస్, ఏబీనైజర్, ఎం.సూర్యనాయక్, అలాగే కొండమల్లేపల్లి ప్రాథమికోన్నత పాఠశాలకు హెచ్‌ఎం చీన్యనాయక్ ఉన్నారు.

వెల్మగూడెం జీహెచ్‌ఎంగా శ్రీనివాసులు

పెద్దవూర : మండలంలోని వెల్మగూడెం జెడ్పీ ఉన్నత పాఠశాల గెజిటెడ్ (జీహెచ్‌ఎం) ప్రధానోపాధ్యాయుడిగా చీదళ్ల శ్రీనివాసులు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఇదే మండలంలోని పెద్దగూడెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఎఫ్‌ఏసీ హెచ్‌ఎంగా పనిచేస్తూ పదోన్నతి పొందారు.

కాంగ్రెస్‌తోనే ప్రభుత్వ పాఠశాలలకు పూర్వవైభవం

- ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి



తిరుమలగిరి : విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, దుస్తులు అందజేస్తున్న ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి



హాలియా : నాయుడుపాలెంలో విద్యార్థులకు యూనిఫాం అందజేస్తున్న హెచ్‌ఎం వీరాసింగ్

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : ప్రభుత్వ పాఠశాలలకు పూర్వవైభవం తీసుకువచ్చేందుకు తమ ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తుందని ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని రాజవరం జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నోట్‌బుక్స్, పాఠ్యపుస్తకాలు, దుస్తులను ఆయన అందజేసి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్‌కు ధీటుగా తీర్చిదిద్దుతామన్నారు. పాఠశాలలు పునఃప్రారంభం రోజే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, దుస్తులు, నోట్‌బుక్స్ అందించిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం ప్రతిఒక్కరి బాధ్యత అని, అందుకు కృషి చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి తరి రాము, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రమేష్, నాయకులు కాంసాని చంద్రశేఖర్, శ్రీధర్‌రెడ్డి, సాగర్‌రెడ్డి, కాంప్లెక్స్ హెచ్‌ఎం కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉత్తమ బోధన

హాలియా : ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉత్తమ బోధన ఉంటుందని హెచ్‌ఎం వీరాసింగ్ అన్నారు. గురువారం అనుముల మండలంలోని నాయుడుపాలెం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు హెచ్‌ఎం వీరాసింగ్ యూనిఫాం అందజేసి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని అర్హతలు గల ఉపాధ్యాయులు ఉంటారని, ప్రైవేట్‌కు ధీటుగా అత్యుత్తమ బోధన అందిస్తారన్నారు. చదువుతోనే సమాజంలో గుర్తింపు వస్తుందని, విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు ఎస్.సులోచన, స్వయం సహాయక సభ్యులు, ఏపీఎం శివర్ల కళావతి, సీసీ మద్దెల సైదయ్య, అంగన్‌వాడీ టీచర్ నాగమల్లిక తదితరులు ఉన్నారు.

వైభవంగా శ్రీకృష్ణ ఆలయ బ్రహ్మోత్సవాలు



గీతా మందిర్‌లో హోమాలు నిర్వహిస్తున్న వేదపండితులు

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని సీతారాంపురంలో గల గీతామందిర్ (గోవింద క్షేత్రం)లో శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత శ్రీకృష్ణ ఆలయ ద్వితీయ బ్రహ్మోత్సవాలను గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ బ్రహ్మోత్సవాల్లో భాగంగా వేద పండితులు మంత్రోత్సాల మధ్య ప్రత్యేక పూజలు అనంతరం సూర్యకాంత, శిలాజ అగ్నిఆరాధన, యాగశాల ప్రవేశం, అగ్ని ప్రతిష్ట, శాంతిపాకం, పూర్ణాహుతి వంటి కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో నిర్వాహకులు బండారు కుశలయ్య, చీదేళ్ల వెంకటేశ్వర్లు, వేణు, మట్టయ్య, వెంకటదుర్గ ప్రసాద్, యాదగిరి, శ్రీనివాస్, కష్ణమూర్తి, నారాయణరావు, రామారావు, శివకుమార్, సాంబమూర్తి, లక్ష్మీనారాయణ, రాము, లింగయ్య, అయిల్ శ్రీనివాస్ తదితరులున్నారు.

తీన్మార్ మల్లన్నకు ఎమ్మెల్యే బాలునాయక్ శుభాకాంక్షలు



తీన్మార్ మల్లన్నకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే బాలునాయక్, తదితరులు

దేవరకొండ : ఇటీవల జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నికలో భారీ మెజార్టీతో గెలుపొందిన తీన్మార్ మల్లన్నను ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ హైదరాబాద్‌లో గురువారం కలసి శుభాకాంక్షలు తెలిపారు. పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

మిర్యాలగూడ టౌన్ : మండలంలోని రుద్రారం గ్రామశివారులో అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్న ఓ ట్రాక్టర్‌ను గురువారం పట్టుకున్నట్లు రూరల్ ఎస్ఐ కె.నరేష్ తెలిపారు. దామరచర్ల మండలంలోని నూనావత్‌తండా గ్రామానికి చెందిన బాదావత్ రామ్‌కొండ అనే వ్యక్తిపై కేసు నమోదు చేసి ట్రాక్టర్‌ను సీజ్ చేసినట్లు వెల్లడించారు.

పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి



చిన్నారి ఎత్తు పరిశీలిస్తున్న సూపర్‌వైజర్

త్రిపురారం : అంగన్‌వాడీ కేంద్రాలలో అందించే పోషకాహారాన్ని గర్భిణులు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలి అంగన్‌వాడీ సూపర్‌వైజర్ నాగమణి అన్నారు. గురువారం దామరచర్ల ఐసీడీఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో మండలంలోని రాగపడ అంగన్‌వాడీ కేంద్రంలో గ్రోత్ మానిటరింగ్‌పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రంలో 0నుంచి 5 ఏళ్ల లోపు చిన్నారుల ఎత్తు, బరువు, చుట్టుకొలతలు నిర్వహించి అవసరమైన పోషకాహారాన్ని అందించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ నాగమణి మాట్లాడుతూ.. చిన్నారుల పోషణ స్థితి ఏవిధంగా ఉంది, బాలమృతం ఏవిధంగా తినిపించాలని తల్లులకు సూచించి బలహీనంగా ఉన్న చిన్నారులకు మండల మెడికల్ అధికారితో వైద్యపరీక్షలు నిర్వహించి జిల్లా కేంద్రంలోని ఎన్ఆర్‌సీకి రెఫర్ చేస్తామన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మాడుగులపల్లి ఏపీఎంగా చంద్రశేఖర్



మాడుగులపల్లి : సెర్ప్ మండల ఏపీఎంగా భాషపాక చంద్రశేఖర్ గురువారం అదనపు బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఆయన దేవరకొండ ఎస్‌పీఈపీ బ్లాక్ ఏపీఎంగా విధులు నిర్వహిస్తున్నారు. మాడుగులపల్లి ఏపీఎంగా పనిచేస్తున్న అనూక్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన స్థానంలో చంద్రశేఖర్‌కు బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

పరిసరాల పరిశుభ్రతపై అవగాహన



షాబునగర్‌లో పాఠశాలను పరిశీలిస్తున్న కమిషనర్ యూసుఫ్

మిర్యాలగూడ టౌన్ : వర్షాలు ప్రారంభమైనందున పట్టణ ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్ అన్నారు. గురువారం పట్టణంలోని బంగారుగడ్డ, షాబునగర్‌లో ఆయన పర్యటించారు. అనంతరం ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆకాల వర్షానికి వార్డుల్లో డ్రెయినేజీలు పొంగిపొర్లాయని అన్నారు. డ్రెయినేజీల్లో పూడిక తొలగింపుకు చర్యలు చేపడతామన్నారు. అదే విధంగా బంగారుగడ్డ నుంచి హౌజింగ్‌బోర్డు చెరువులో కలుస్తున్న ప్రధాన డ్రెయినేజీని త్వరలోనే శుభ్రం చేయించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అదే విధంగా షాబునగర్‌లో గల ప్రభుత్వ పాఠశాలలోకి వర్షపునీరు చేరిందని, ఈ పాఠశాల వెంట ఉన్న డ్రెయినేజీలోపూడికతీత పనులను చేయించేందుకు కృషి చేస్తానన్నారు. ఆయన వెంట మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటరమణ, ఆయా వార్డుల కౌన్సిలర్లు గంధం రామకృష్ణ, జావిద్ తదితరులున్నారు.

నాగేందర్ మృతికి సంతాపం

వేములపల్లి : మండలంలోని మొల్కపట్నం గ్రామానికి చెందిన ప్రజానాట్యమండలి మాజీ రాష్ట్ర కమిటీ సభ్యుడు జెర్రిపోతుల నాగేందర్ (52) గురువారం మృతిచెందాడు. నాగేందర్ కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ తన నివాసంలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. నాగేందర్ మృతి విషయం తెలుసుకున్న పలువురు కళాకారులు, జర్నలిస్టులు, పార్టీ నాయకులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. మృతుడు నాగేందర్‌కు భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు. అనంతరం నిర్వహించిన నాగేందర్ అంతిమయాత్రలో కళాకారులు పాడిన పాటలు పలువురిని కంటతడి పెట్టించాయి.

మిర్యాలగూడ అర్బన్ : ప్రజా నాట్యమండలి కళాకారుడు జెర్రిపోతుల నాగేందర్ మృతికి పట్టణానికి చెందిన పలువురు కళాకారులు, జర్నలిస్టులు, పలు పార్టీల నాయకులు నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపం తెలిపారు.

నేడు ఉచితంగా కంటి పరీక్షలు

నల్లగొండ టూటౌన్: నల్లగొండ పట్టణంలోని యూటీఎఫ్ భవన్‌లో మ్యాక్సివిజన్ శ్రీ మహాలక్ష్మి కంటి ఆస్పత్రి వనస్థలిపురం హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు నూకల జగదీశ్ చంద్ర, ప్రధాన కార్యదర్శి పందిరి శ్యాంసుందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రిటైర్డ్ ఉద్యోగులకు హెల్త్ కార్డ్‌పై ఉచితంగా కంటి పరీక్షలు, ఆపరేషన్లు చేస్తారని తెలిపారు. అదేవిధంగా ఆరోగ్యశ్రీ కార్డు ఉన్న వారికి కూడా ఉచితంగా కంటి పరీక్షలు, ఆపరేషన్లు చేస్తారని తెలిపారు.

విజయలక్ష్మికి ఘన నివాళి



విజయలక్ష్మి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బుసిరెడ్డి పాండురంగారెడ్డి

హాలియా : మండలంలోని కొరివేనిగూడెం గ్రామానికి చెందిన మేరెడ్డి వెంకట్‌రెడ్డి మాతృమూర్తి మేరెడ్డి విజయలక్ష్మి ఇటీవల అకాల మృతి చెందింది. గురువారం కొరివేనిగూడెం గ్రామంలో నిర్వహించిన విజయలక్ష్మి పెద్దకర్మలో బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తిరుమలగిరి వైస్‌ఎంపీపీ యడవెల్లి దిలీప్‌రెడ్డి, నాయకులు జనార్దన్‌రెడ్డి, నడ్డి లింగయ్యాయాదవ్, సక్రునాయక్, శ్రీకాంత్‌రెడ్డి, గజ్జల నాగార్జున్‌రెడ్డి, శివానందరెడ్డి, రమేష్‌చారి, కుస్‌రెడ్డి సంతోష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.